తెలుగు డిజిటల్ పత్రిక

T MEDIA

# వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

2026 జూలై 2 | గురువారం

**తాజా ముఖ్యాంశాలు**

- దేశంలో 17 రాష్ట్రాలకు భారీ వర్షాల హెచ్చరిక
- రేటు తగ్గని పెట్రోలు.. మళ్లీ ధరలపై చర్చ
- రైతు భరోసా డబ్బులు విడుదలకు సిద్ధం
- విద్యా రంగంలో సంస్కరణలకు ప్రభుత్వం చర్యలు
- మహిళల భద్రతకు నూతనంగ యాప్ ప్రారంభం

www.tmedia.net.in

విజ్ఞాన నిపుణాపత్రిక | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం

## టెన్త్/ఐటీఐ అర్హతతో తిరుపతిలో "ప్రభుత్వ ఉద్యోగాలు"!

### - ఎలాంటి రాత పరీక్ష లేదు!




టెన్త్/ఐటీఐ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు గుడ్ న్యూస్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమ శాఖకు చెందిన డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఒక జాబ్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా తిరుపతి జిల్లాలోని ఆసుపత్రులలో అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన వివిధ రకాల పారామెడికల్, సపోర్టింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేయనున్నారు. తగిన అర్హతలు కలిగిన అభ్యర్థులు జూలై 6వ తేదీ వరకు అప్లై చేసుకోవచ్చు.

**పోస్టు పేరు - ఖాళీలు**

| | | |
|---|---|---|
| 1. | థియేటర్ అసిస్టెంట్ | : 01 |
| 2. | రికార్డ్ అసిస్టెంట్ | : 01 |
| 3. | స్టైబర్ | : 01 |
| 4. | జీడీ/ఎంఎన్‌వో/ఎఫ్ఎన్‌వో | : 06 |
| 5. | పోస్ట్ మార్టం అసిస్టెంట్ | : 01 |

**మొత్తం ఖాళీల సంఖ్య : 10**

**విద్యార్హతలు :**

ఈ పోస్టులకు అప్లై చేసుకోవాలనుకునే అభ్యర్థులు సంబంధిత విభాగాల్లో గుర్తింపు పొందిన బోర్డు నుంచి టెన్త్/ఐటీఐలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

**వయోపరిమితి :**

18 నుంచి 42 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు వయోసడలింపు.

**అప్లికేషన్ ఫీజు :**

- జనరల్ అభ్యర్థులు : రూ.500
- ఎస్సీ, ఎస్టీ, బీసీ : రూ.300
- పీడబ్ల్యూడీ అభ్యర్థులకు : ఫీజు లేదు

అభ్యర్థులు తప్పనిసరిగా "District Coordinator of Hospital Services Tirupati" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలి.

**దరఖాస్తు విధానం :**

అర్హత గల అభ్యర్థులు జూలై 6, సాయంత్రం 5:30 వరకు కింది చిరునామా నందు వ్యక్తిగతంగా లేదా పోస్టల్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలి.

C/o The DCHS Tirupati,
Room No: 413, A Block, 4th Floor,
Tirupati Collectorate, Tirupati.

**ఎంపిక ప్రక్రియ :**

అభ్యర్థుల అకాడమిక్ మెరిట్ ఆధారంగా ఎంపిక ఉంటుంది.

**గడువు తేదీ :** 06 జూలై, 2026

సంప్రదించవలసిన నెంబర్ : 7013375559

## డిగ్రీ అర్హతతో "బ్యాంక్ ఆఫ్ ఇండియా"లో ఖాళీలు

### - జీతం లక్షపైనే - అప్లై చేసుకోండి!




Bank of India
Relationship beyond banking

**మొత్తం పోస్టులు 779**

- క్రెడిట్ ఆఫీసర్ (ఎస్ఎంజీఎస్-II) : 677 పోస్టులు
- క్రెడిట్ ఆఫీసర్ (ఎంఎంజీఎస్-III) : 61 పోస్టులు
- క్రెడిట్ ఆఫీసర్ (ఎంఎంజీఎస్-IV) : 41 పోస్టులు

**వయసు** (జూన్ 1, 2026 నాటికి)

- ఎంఎంజీఎస్-II : 25 – 32 సంవత్సరాలు
- ఎంఎంజీఎస్-III : 28 – 38 సంవత్సరాలు
- ఎస్ఎంజీఎస్-IV : 32 – 45 సంవత్సరాలు

ఎస్సీ/ఎస్టీ – 5, ఓబీసీ – 3, దివ్యాంగులకు – 10 సం. వయోసడలింపు

**విద్యార్హతలు :**

గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కనీసం 60% మార్కులతో డిగ్రీ లేదా CA / CMA-ICWA / CS / CFA తో పాటు పనిచేసిన అనుభవం.

**జీతం (బేసిక్ పే)**

- ఎంఎంజీఎస్-II : ₹64,820 – ₹93,960
- ఎంఎంజీఎస్-III : ₹85,920 – ₹1,05,280
- ఎస్ఎంజీఎస్-IV : ₹1,02,300 – ₹1,20,940

**ఎంపిక విధానం :**

ఒకటెస్టిన అభ్యర్థుల సంఖ్యను బట్టి ఆన్‌లైన్ టెస్ట్ / ఇంటర్వ్యూ / రెండూ.

**ముఖ్య తేదీలు**

- ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం : జూన్ 30, 2026
- దరఖాస్తులకు చివరి తేదీ : జూలై 20, 2026

వివరాలకు : www.bankofindia.co.in

## కోటగిరి పాలిటెక్నిక్ కాలేజీలో స్పాట్ అడ్మిషన్లు




నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి మిగిలిన సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సుధాకర్ తెలిపారు.

**అందుబాటులో ఉన్న సీటు**

- కంప్యూటర్ సైన్స్ : 10
- ఎలక్ట్రికల్ : 14
- మెకానికల్ : 21

**ముఖ్య తేదీలు**

- దరఖాస్తుల స్వీకరణ : జూలై 1 నుంచి 3 వరకు
- ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు : జూలై 4, ఉదయం 9:30 గంటలకు
- అదే రోజు అర్హత నిబంధన ప్రకారం సీట్లు కేటాయింపు జరుగుతుంది.

**గమనిక**

- స్పాట్ అడ్మిషన్ల ద్వారా ప్రవేశం పొందే విద్యార్థులకు ప్రభుత్వం అందించే స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదు.
- కాలేజీ ఫీజు మొత్తం విద్యార్థులే చెల్లించాల్సి ఉంటుంది.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : 8332919395, 9948264254